## అధికారుల అలసత్వం సహించను -- ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**గంగవరం /గుర్తేడు, పెన్ పవర్, ఏప్రిల్ 10:** ప్రభుత్వ అధికారులు విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం చూపకూడదని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి స్పష్టం చేశారు. గుర్తేడు మండలంలో శుక్రవారం పర్యటించిన ఆమె మండల పార్టీ అధ్యక్షుడు పొత్తూరి కాంతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆయా గ్రామాల్లో ఆమెకు గ్రామస్తులు, కూటమి శ్రేణులు ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఆమె ప్రజల నుండి అందిన ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. దరఖాస్తుదారులు ఆధార్, మొబైల్ నంబర్లతో వినతులు సమర్పించాలని సూచించారు. సమస్యల పరిష్కార గడువును సంబంధిత అధికారులు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

**మారుమూల గ్రామాల అభివృద్ధి లక్ష్యం**

గుర్తేడు మండలం తుమ్మిచేలు గ్రామంలో ఆమె స్వంత నిధులతో నిర్మించిన గ్రావిటీ వాటర్ పైప్‌లైన్‌ను ప్రారంభించారు. త్రాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**కార్యకర్తల సంక్షేమమే ప్రధాన్యం**

వట్టిగెడ్డ గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడని పేర్కొన్నారు. కార్యకర్తల కష్టాలు తనకు తెలుసని, అందరికీ సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. రానున్న సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**బాధితులకు పరామర్శ, ఆర్థిక సాయం**

పర్యటనలో భాగంగా గొరకునూరు, వట్టిగెడ్డ, కొత్తవూరు గ్రామాల్లో పర్యటించిన ఆమె వడగళ్ల వానతో ఇల్లు దెబ్బతిన్న కిలో గంగాయి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. అలాగే మరణించిన తెదేపా సీనియర్ నాయకుడు పాంగి మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**

ఇర్లవాడ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులకు అందుతున్న విద్యా విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు గుణాత్మక విద్య అందించాలని సూచించారు. ప్రభుత్వ రాయితీల్లో ఎలాంటి రాజీ పడకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొత్తూరి కాంతరెడ్డి, మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గొర్లె దుస్యంతుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పుష్ప రాజు, గుర్తేడు జనసేన మండల అధ్యక్షులు గొర్లె చిరంజీవి, గుర్తేడు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొండ్ల విజయ్ కుమార్ రెడ్డి, టీడీపీ యూనిట్ ఇంచార్జి కొండ్ల శివ శంకర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మరిగెల బంతి రాజు, బూత్ ఇంచార్జి పసుపులేటి రాంబాబు, జర్తా రాంబాబు, కడబాల గోపి, కొర్రా రామ్మూర్తి, కడబాల దేవిరెడ్డి , తహసిల్దార్ వేణుగోపాల రావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.బాపన్నదొర, వెలుగు ఏపి జారగెడ్డ ఆదినారాయణ, వ్యవసాయ శాఖ అధికారిణి ఉషా, ప్రధానోపాధ్యాయులు పి. విజయలక్ష్మి దేవి, డిప్యూటీ హెచ్ ఎం ఎం .చిన్ని బాబు, డిప్యూటీ వార్డెన్ కె .నాగలక్ష్మి, ఏ టి డబ్ల్యూ ఓ జల్లి శంభుడు , పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## గంజాయి సేవించవద్దు-యువతకు సిఐ గోపాలకృష్ణ అవగాహన




**చింతూరు,పెన్ పవర్ ఏప్రిల్ 10:**గంజాయి సేవించడం వల్ల ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని చింతూరు సిఐ గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం ఏడుగురాళ్ళపల్లి గ్రామంలోని సంత మార్కెట్‌లో యువతను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయడం, అలాగే అక్రమ రవాణాకు సహకరించడం నేరమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే జైలు జీవితం గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు. గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై మాట్లాడుతూ డిజిటల్ అరెస్టులు అనే పేరుతో ఎవరైనా ఫోన్‌లో బెదిరించి డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, మొబైల్ వినియోగం పెరిగిన నేపథ్యంలో మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచిస్తూ, యువత మరియు సంతకు వచ్చిన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గంగవరంలో భారీ అన్న సమారాధన

**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 10:**శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక రామాలయం వద్ద భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని స్వామివారిని గ్రామంలో ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామాలయం అభివృద్ధి కమిటీ యువసేన సభ్యులు వెంకటరమణ ,శేషాచార్యులు, అనిల్ ,ప్రసాద్, చక్రి ,జయకృష్ణ, నవీన్, పవన్, సిద్దు, వెంకటేశ్వర్లు, సాయి, రమణమ్మ, నాగూరయ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన రైతులకు రబ్బర్ సాగు ప్రోత్సాహం



**మరో 3 వేల ఎకరాల్లో ప్లాంటేషన్ లక్ష్యం**

**మారేడుమిల్లి/ గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 10 :**గిరిజన ప్రాంతాల్లో రబ్బర్ సాగును విస్తరించి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ వర్ణాలి దేఖ తెలిపారు. శుక్రవారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబ్బర్ ప్లాంటేషన్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్‌తో కలిసి ప్లాంటేషన్ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వర్ణాలి దేఖ మాట్లాడుతూ, ప్రాంతంలో మరో 3 వేల ఎకరాల్లో రబ్బర్ సాగు విస్తరణకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రబ్బర్ సొసైటీలు, క్లస్టర్లు, రైతుల సంఖ్య, సాగు విస్తీర్ణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రబ్బర్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన స్మోకింగ్ రూముల సంఖ్య, రైతుల అభివృద్ధి పరిస్థితులపై కూడా ఆమె ఆరా తీశారు. రబ్బర్ సాగు చేపట్టిన రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, మార్కెట్లో రబ్బర్‌కు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రబ్బర్ సాగులో ఎలాంటి సమస్యలు ఉన్నా రబ్బర్ బోర్డు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి పి. దేవదానం, రబ్బర్ డెవలప్మెంట్ అధికారి సుశాంత్ కుమార్ నాయక్, డీపీఎం దుర్గాప్రసాద్, డిఆర్డిఏ యాంకర్ పర్సన్ రామరాజు, రబ్బర్ బోర్డు ఫీల్డ్ అధికారి ఎల్. సాయి మౌళి, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జల జీవ మిషన్ లో నీరు సరఫరా కాని కుళాయిలు





**తెలిసినా పట్టించుకోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు**

**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 10:** జల జీవ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి పథకం నిర్వీర్యం అయిందని, కుళాయి నుండి నీరు రాకపోవడం కారణమని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని వినియోగదారుల ఆరోపిస్తున్నారు.

మండలంలోని దేవరమడుగుల గ్రామంలో పై వీధిలో ఉన్న జల జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన అసంపూర్తి కొళాయిల నుండి నీరు సరఫరా కావడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు సచివాలయం,పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసిన సమస్యను పరిష్కరించలేదని వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా ముత్యాల వారి వీధిలో ఉన్న మినీ వాటర్ ట్యాంక్ నుండి గత ఆరు నెలల నుండి నీరు రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న మోటర్, మీటర్ తొలగించారని అంటున్నారు. దేవరమడుగు గ్రామంలో నిర్మించిన పెద్ద వాటర్ ట్యాంక్, ఐదు మినీ వాటర్ ట్యాంకులు ఉన్నాయని, సరిపడ నీరు సరఫరా కావడం లేదని గ్రామస్తులు తెలిపారు. ముత్యాల వారి వీధిలో ఉన్న వాటర్ ట్యాంక్ నిర్మించింది మొదలు నేటి వరకు పనిచేయడం లేదన్నారు. గతంలో కూడా వాటర్ ట్యాంకుల నుండి ఇంటింటికి కులాయికి నీరు సరఫరా కాలేదని ప్రస్తుతం వేసవి కారణంగా నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని స్థానికులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# తడువాయి గ్రీన్ బ్లాక్ 12లో 520 గృహ ప్లాట్లు సిద్ధం

**నిర్వాసితులకు మేలో చెల్లింపులు**

**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 10:**తడువాయి ప్రాంతంలోని గ్రీన్ బ్లాక్ 12లో మొత్తం 520 గృహ ప్లాట్లు సిద్ధంగా ఉన్నట్లు ఐటిడిఏ చింతూరు ప్రాజెక్టు అధికారి తెలిపారు. స్వీయ నిర్మాణం ఎంపిక చేసిన చింతూరు గ్రామ గిరిజనేతర నిర్వాసితులకు ప్రాధాన్య క్రమంలో ఈ ప్లాట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. దీంతో నిర్వాసితులు తమ అవసరాలకు అనుగుణంగా స్వంత ఇళ్ల నిర్మాణం చేసుకునే అవకాశం కల్పించబడుతుంది. స్వీయ నిర్మాణం మరియు ఒకేసారి చెల్లింపు ఎంపికలు ఎంచుకున్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులతో పాటు గృహ నిర్మాణం, ఇంటి స్థలం వ్యయాల పెరిగిన మొత్తాలు వచ్చే మే నెలలో విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. చింతూరు గ్రామానికి సంబంధించిన ఫైనల్ డ్రాఫ్ట్ అవార్డు ఆమోదం పొందిన అనంతరం 25 నుండి 30 రోజులలోపు చెల్లింపులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ చెల్లింపులు పూర్తయిన వెంటనే తడువాయి గ్రీన్ బ్లాక్ 12లో ప్లాట్ల కేటాయింపు లాటరీ విధానంలో పారదర్శకంగా నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. మొదటి డ్రాఫ్ట్ స్కీమ్ ప్రకారం చింతూరు గ్రామానికి చెందిన 842 గిరిజనేతర నిర్వాసితులు అర్హులుగా గుర్తించబడ్డారు. ఈ అర్హులైన కుటుంబాల నుంచి ఆప్షన్ ఎంపికలు, మార్పులు చేర్పులు, అభ్యంతరాల స్వీకరణ కోసం చింతూరు తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇక టేకులబోర్ గ్రామానికి చెందిన నిర్వాసితులు తమ ఆప్షన్ ఎంపికలు, మార్పులు చేర్పులు చేసుకునేందుకు కూనవరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ కూడా ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుంది. తడువాయి బ్లాక్స్ ఎంపికకు ఇది చివరి అవకాశమని ప్రాజెక్టు అధికారి హెచ్చరించారు. ఒకసారి ఎంపిక నమోదు చేసిన తర్వాత మార్పులు చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.



## అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్...





**అడ్డతీగల ,పెన్ పవర్, ఏప్రియల్ 10:** అడ్డతీగలస్థానిక హాస్పిటల్ లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా శనివారం 67మంది గర్భిణీ స్త్రీ లకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించారు. ఉచిత చికిత్సలు అందించామని డాక్టర్ పి. మహేష్ రెడ్డి తెలిపారు.సెంట్రల్ గవర్నమెంట్ సూచనలు మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహించు ఈ మంచి కార్యక్రమంను గర్భిణీలైన ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఈ కార్యక్రమంను ఉపయోగించుకోవాలని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు . ప్రతినెల కార్యక్రమం 9 ,10 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తారని డాక్టర్ ప్రసన్నఅన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేశామని, ఎండాకాలంలో చల్లని నీళ్లు త్రాగడానికి ఏర్పాటు చేశామని, ఎండ తగలకుండా త్వరగా వచ్చినవారికి పరీక్షలు చేసి వారిని త్వరగా ఇంటికి పంపించే ఏర్పాట్లు చేశామని మహేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే .వాసు మాట్లాడుతూ,మాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీల కోసం ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఏర్పాటు జరిగిందని,ఈ యొక్క సమావేశంలో గర్భిణీలు ప్రతి ఒక్కరికి రక్తం ఎంత ఉన్నది తెలుసుకొని, వారు తీసుకునే ఆహారం గురించి, వారు ఏ ఆహారం తీసుకుంటే రక్తం పెరుగుతుందో తెలుసుకోవాలని, అదేవిధంగా ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. తర్వాత జరగబోయే పరిణామాలు గురించి వివరించారు.

అదేవిదంగా ఆశా వర్కర్లుకు ఎవరైతే గర్భిణీలు ఉన్నారో వారికి పైన తెలిపిన విషయాల గురించి తెలియజేయాలని సూచించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ మోమినా అవసరమైన యాంటినెంటల్ వారికి స్కానింగ్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచిత రక్త పరీక్షలు,షుగరుపరీక్షలు, యూరిన్ టెస్ట్, లు,అల్ట్రాసౌండ్ శారీరక పరీక్షలు, రక్తపోటు బిపి చెకప్ చేసారు.

26మందికి ఐరన్ లోపంగా గుర్తించి వారికి టాబ్లెట్స్, కాలుష్యం సప్లమెంటరీ టాబ్లెట్స్ అందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్స్ అనూష, హర్ష, స్టాఫ్ రామలక్ష్మి, అమ్మాజీ, జానికి, సీత, సునీతా, సుబ్బారావు, దేవుడు, ఊహ, విజయ శానిటేషన్ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన ర్యాలీ




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 10.**ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలో న్యాయవాది ఎల్లయ్య గారి దారుణ హత్యను ఖండిస్తూ, తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె. అప్పిరెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదుల భద్రత కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం తీవ్రంగా ఖండనీయమని ఆయన అన్నారు.

అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఇటీవల న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలు వంటి విష సంస్కృతిని అరికట్టాలని, హత్యకు గురైన ఎల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం మరియు భరోసా కల్పించాలని కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి. శేఖర్, ట్రెజరర్ కె. కె డి మహాలక్ష్మి, న్యాయవాదులు మాకా శ్రీనివాస రావు సూర్యమణి ముఖర్జీ, తోట సత్యనారాయణ, (టి ఎస్ ఎన్)ఎం. శ్రీనుబాబు, తెన్నేటి జగ్జీవన్, టి.లోకేష్, సురేష్ కుమార్, ఎం. సౌదామిని, వి. ధనలక్ష్మి, ఎం. సత్యవాణి, ఎం జయరాజు ఏలూరు న్యాయవాది కంకట నవీన్ బాబు తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

న్యాయవాది ఎల్లయ్య హత్యకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు.

## గోకవరం పై చెన్నూరు క్రికెట్ టోర్నమెంట్లో విజయం



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 10:**--భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించు కుని గోకవరం మండలం మల్లవరంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో చెన్నూరు వర్సెస్ గోకవరం హోరహోరీగా జరిగిందని నిర్వాహకులు తెలిపారు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించినని నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ లో శుక్రవారం గోకవరం పై చెన్నూరు విజయం సాధించిందని విజయం సాధించిన చెన్నూరు టీం కి మల్లవరం దళిత నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు గోళ్ళ విజయ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందజేశారు. అనంతరం రన్నర్ విన్నర్లకు అభినందనలు తెలుపుతూ రేపు ఎల్లుండి జరగాల్సిన మ్యాచ్లో కూడా యువత ఎంతో ఉల్లాసంగా సంతోషంగా మ్యాచ్ నిర్వహణ చేయాలని కోరారు.

## అమ్మవారి జాతర ఒక చారిత్రాత్మక ఘట్టం: బొలిశెట్టి రాజేష్



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 10.**తాడేపల్లిగూడెం చరిత్రలో శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ వారి జాతర ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ అన్నారు. చరిత్రలో కనీ వినీ ఎరుగని అపూర్వ ఘట్టం ఈ జాతరలో ఆవిష్కృతమైందని ఆయన అభివర్ణించారు. స్థానిక శ్రీ బలుసులమ్మ వారి ఆలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జాతర నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తొలి విరాళం రూ. 5,55,555 లను ఇచ్చి జాతర పనులు ప్రారంభింప చేశారన్నారు. అనంతరం అమ్మ వారి కి బంగారం, ఆలయం లో అన్న దానం తదితర కార్యక్రమాల కోసం రూ.20 లక్షల పైగా అందజేశారన్నారు. జాతర ఆర్థిక నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారని, అందుకు అనుగుణంగానే జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారని అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం పరిసర గ్రామాలలో ప్రతి కుటుంబం జాతరలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారని అన్నారు. జాతర దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించిన దాతలు ప్రముఖులు, పాత్రికేయులు, వివిధ మీడియా ఛానళ్లు, సేవా వాలంటీర్లు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బలుసులమ్మ జాతరలో ఎటువంటి అవకతవకలు జరగకుండా భక్తిశ్రద్ధలతో, పారదర్శకంగా నిర్వహించామని, దీనిపై ఎటువంటి అపోహలకు తావులేదని అన్నారు. ఆలయ నిర్వహకుడు శ్రీరంగం అంజిబాబు మాట్లాడుతూ జాతర సందర్భంగా కోటి 93 లక్షల 40వేల 595 రూపాయలు విరాళాలుగా వచ్చాయని తెలిపారు. అన్నదానం నిమిత్తం 36 లక్షల 25 వేల 591 రూపాయలు, చీరలు అమ్మగా నాలుగు లక్షల 75 వేల రూపాయలు వచ్చేయని వివరించారు. జాతర సందర్భంగా రెండు కోట్ల 34 లక్షల 41 వేల 186 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలియజేశారు. జాతరలో రెండు కోట్ల 25 లక్షల 4వేల తొమ్మిది వందల 90 రూపాయలు ఖర్చు అయ్యాయని వివరించారు. తొమ్మిది లక్షల 36వేల 196 రూపాయలు నిల్వ ఉందని ఆ సొమ్మును నిత్యాన్నదాన పథకానికి జమ చేస్తామని తెలిపారు. హుండీలో వచ్చిన విరాళాలు దేవాదాయ శాఖ అధికారులు లెక్కించి ఆ సొమ్మును ఆలయ ఖాతాకు జమ చేశారని తెలిపారు. జాతరకు సంబంధించి ఎటువంటి వివరాలు కావాలన్నా అమ్మవారి ఆలయం వద్ద అందుబాటులో ఉంటాయని, ఎవరైనా వచ్చి వివరాలను పరిశీలించవచ్చని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ఆలయ సేవకులు నీలం సురేష్, కర్రి జయప్రకాశ్, చావ్వకుల రమణ, కూటమి నాయకులు పట్నాల రాంపండు, దాట్ల జగన్నాథరాజు, కళ్యాణం రామచంద్రరావు, నీలపాల దినేష్, తదితరులు పాల్గొన్నారు.




## అమ్మవారి జాతర ఒక చారిత్రాత్మక ఘట్టం: బొలిశెట్టి రాజేష్



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 10.**తాడేపల్లిగూడెం చరిత్రలో శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ వారి జాతర ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ అన్నారు. చరిత్రలో కనీ వినీ ఎరుగని అపూర్వ ఘట్టం ఈ జాతరలో ఆవిష్కృతమైందని ఆయన అభివర్ణించారు. స్థానిక శ్రీ బలుసులమ్మ వారి ఆలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జాతర నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తొలి విరాళం రూ. 5,55,555 లను ఇచ్చి జాతర పనులు ప్రారంభింప చేశారన్నారు. అనంతరం అమ్మ వారి కి బంగారం, ఆలయం లో అన్న దానం తదితర కార్యక్రమాల కోసం రూ.20 లక్షల పైగా అందజేశారన్నారు. జాతర ఆర్థిక నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారని, అందుకు అనుగుణంగానే జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారని అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం పరిసర గ్రామాలలో ప్రతి కుటుంబం జాతరలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారని అన్నారు. జాతర దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించిన దాతలు ప్రముఖులు, పాత్రికేయులు, వివిధ మీడియా ఛానళ్లు, సేవా వాలంటీర్లు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బలుసులమ్మ జాతరలో ఎటువంటి అవకతవకలు జరగకుండా భక్తిశ్రద్ధలతో, పారదర్శకంగా నిర్వహించామని, దీనిపై ఎటువంటి అపోహలకు తావులేదని అన్నారు. ఆలయ నిర్వహకుడు శ్రీరంగం అంజిబాబు మాట్లాడుతూ జాతర సందర్భంగా కోటి 93 లక్షల 40వేల 595 రూపాయలు విరాళాలుగా వచ్చాయని తెలిపారు. అన్నదానం నిమిత్తం 36 లక్షల 25 వేల 591 రూపాయలు, చీరలు అమ్మగా నాలుగు లక్షల 75 వేల రూపాయలు వచ్చేయని వివరించారు. జాతర సందర్భంగా రెండు కోట్ల 34 లక్షల 41 వేల 186 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలియజేశారు. జాతరలో రెండు కోట్ల 25 లక్షల 4వేల తొమ్మిది వందల 90 రూపాయలు ఖర్చు అయ్యాయని వివరించారు. తొమ్మిది లక్షల 36వేల 196 రూపాయలు నిల్వ ఉందని ఆ సొమ్మును నిత్యాన్నదాన పథకానికి జమ చేస్తామని తెలిపారు. హుండీలో వచ్చిన విరాళాలు దేవాదాయ శాఖ అధికారులు లెక్కించి ఆ సొమ్మును ఆలయ ఖాతాకు జమ చేశారని తెలిపారు. జాతరకు సంబంధించి ఎటువంటి వివరాలు కావాలన్నా అమ్మవారి ఆలయం వద్ద అందుబాటులో ఉంటాయని, ఎవరైనా వచ్చి వివరాలను పరిశీలించవచ్చని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ఆలయ సేవకులు నీలం సురేష్, కర్రి జయప్రకాశ్, చావ్వకుల రమణ, కూటమి నాయకులు పట్నాల రాంపండు, దాట్ల జగన్నాథరాజు, కళ్యాణం రామచంద్రరావు, నీలపాల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## శని, ఆదివారాల్లో ఆస్తిపన్ను చెల్లింపులకు అవకాశం



**కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 10:**ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, నీటి ఛార్జీలు చెల్లింపుదారుల సౌకర్యార్థం సెలవు దినాలైన శని, ఆదివారాల్లో నగరపాలక సంస్థ ట్రెజరీలో పన్ను చెల్లింపులకు అవకాశం కల్పిస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా శుక్రవారం తెలిపారు. ఆన్ లైన్ ద్వారా, చెక్కుల ద్వారా, సి డి ఎం ఎ పోర్టల్ ద్వారా కూడా పన్ను చెల్లించవచ్చన్నారు. చెల్లింపుదారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాఠశాలకు ప్రింటర్ బహుకరించిన శ్రీ రామ్



**చైర్మన్ రాంబాబు.**

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 10.** మండలంలోని వాదాలకుంట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన మానవ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కాకర్ల శ్రీరామ్ 15 వేల రూపాయలు విలువ చేసే ప్రింటర్ బహుకరించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ కు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఆధ్వర్యంలో ప్రింటర్ ఏర్పాటు చేసిన శ్రీరామ్ కుటుంబీకులను అభినందించారు. తమ సంస్థ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మానవతా డైరీలు, ప్రతిభా పురస్కార అవార్డులు తో పాటు పేద విద్యార్థులకు చదువుకునేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది అన్నారు. అలాగే ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం, రక్తదానం, ఉచిత మెగా వైద్య శిబిరాలు, అంబులెన్స్, ఫ్రీజర్లు, శాంతి రథాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ప్రతినిత్యం సంఘ సభ్యుల సహాయ సహకారాలతో చేస్తున్నామన్నారు. విద్యార్థులు బాల్యం నుండి సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యతోపాటు క్రీడలు సమాజ సేవా వంటి వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి గెడ జోగేంద్ర ప్రసాద్, జిల్లా రక్త నిధి డైరెక్టర్ జోడాల వెంకట్, సిఆర్పి కొయ్య నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 10:**-- మండలం తంటికొండ గ్రామంలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ .శుక్రవారం నాడు తంటికొండలో రైతులు వ్యవసాయ అధికారుల సమక్షంలో జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం వారు నిర్ణయించిన మద్దతు ధరకు సాధారణ రకం అమ్ముకోవచ్చని తెలియచేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా ఇస్తున్న 30 రకాల విత్తనాలు పొలం లో చల్లుకున్నట్లయితే వేసవి లో వచ్చే వర్షాలకు మొలకెత్తు తాయి. పూత దశ కు రాక ముందే వాటిని భూమి లో కలియ దున్ని నట్లు అయితే భూసారం పెరుగుతుందన్నారు.మండల వ్యవసాయ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ బోర్లు కిందవరి సాగు అయ్యే మెరకలో వ్యవసాయం చేసే రైతులు పామ్ ఆయిల్ కు మార్పు చెందాలని దీనికి ఉద్యానశాఖ వారు పామ్ ఆయిల్ కు ఎకరానికి 52 మొక్కలు ఎకరానికి 100% శాతం రాయితీ ఇస్తారని,ఎరువులు రాయితీ మరియు 4 సంవత్సరాల వరకు ఇస్తారని తెలిపారు కార్యక్రమం లో ఎమ్ ఎస్ ఓ శాంతి ప్రియ,టిడిపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 19 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ...

- తెదేపా పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అందజేశారు..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 10:** బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ మరియు పార్టీ క్యాడర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో మూడు మండలాల నుండి అర్హులైన వారికి 19 లక్షల 36 వేల 985 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటే కేశవరావు,అడపా వీరబాబు,మార్ని రాము,దూది కాంతారావు, పుప్పాల వెంకటరత్నం, గంగిశెట్టి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడుతుందనుకున్నా పడవ రేవు పాట...

- అధికారుల సమన్వయంతో జరిగిన పెద్ద పాట
- ఆగ్రహించిన ప్రజాప్రతినిధులను శాంతింపజేసిన స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు
- 89 లక్షల30 వేలకు సొంతం చేసుకున్న కరటం రాజమ్మ





**కూనవరం,పెన్ పవర్,మార్చి 10.** పోలవరం జిల్లా కూనవరం మండలం కూనవరం గ్రామ పంచాయితీ మరియు ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామపంచాయతీల మధ్య ఉన్న గోదారి వారధిపై 2026,2027సం సంబంధించి శుక్రవారం నాడు కూనవరం డిప్యూటీ ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ ఎంవివి జగన్నాథరావు, పంచాయతీ కార్యదర్శి రాజాబాబు ఆధ్వర్యంలో పడవ రేవు బహిరంగ వేలం పాట నిర్వహించారు. పాట నిర్వహిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులైన ఎంపీపీ, జడ్పిటిసి,ఎంపీటీసీలకు ఇవ్వవలసిన ప్రోటోకాల్ నిబంధనను పాటించకుండా పాటను మొదలుపెట్టడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహించారు. ఎంపీపీ పాయం రంగమ్మ,జడ్పిటిసి గుజ్జ విజయ,టిడిపి మండల అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ 2025,2026 సం సంబంధించి ఉన్న బకాయి కూనవరం పంచాయతీకి 26లక్షలు రుద్రంకోట పంచాయతీకి 14లక్షలు మొత్తం వెరసి 40 లక్షలు ఎవరు కడతారని అధికారులను నిలదీశారు. బకాయి వసూలు చేసిన తరువాతనే పెద్ద పాట నిర్వహించాలని లేకపోతే వాయిదా వేయాలని అన్నారు. ఒకానొక సమయంలో ఉద్రిక్తత నెలకొనగా పాట వాయిదా పడుతుందని అనుకున్నారు. అధికారులు సమన్వయం పాటించి 2025, 2026 సంబంధించి బకాయి కట్టని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బకాయిని వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెడతామని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ జగన్నాథరావు అనడంతో నాయకులు ప్రజలు శాంతించారు. అధికారులు మన్నించి స్టేజ్ పైకి రావాలని ప్రజాప్రతినిధులను కోరగా డయస్ పైకి వెళ్లారు. అనంతరం బహిరంగ వేలంపాట నిర్వహించగా వేలేరుపాడు మండలం తెల్లపల్లి గ్రామానికి చెందిన కరటం రాజమ్మ ఎవరు ఊహలకి అందని రీతిలో 89 లక్షల 30 వేలకు పాట పాడి కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో కూనవరం డిప్యూటీ ఎంపీడీవో జిఎస్ డబ్ల్యూఎస్ సత్య ప్రసాద్, వేలేరుపాడు మండలం ఎంపీడీవో,రుద్రం కోట పంచాయతీ కార్యదర్శిలు, పోలీస్ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం స్నాతకోత్సవాల్లో రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ పిలుపు**









**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్10:** లక్ష్యం, కృషి, పట్టుదలే విజయానికి మార్గం" అని విద్యార్థులు తమ జీవితాల్లో ఉన్నత లక్ష్యాలను నిర్ధారించుకుని కష్టపడి సాధించాలని రాష్ట్ర గవర్నర్ ,ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ అన్నారు. శుక్రవారం ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించిన 16వ, 17వ స్నాతకోత్సవ వేడుకల్లో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ రాష్ట్ర గవర్నర్ , ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై, పట్టభద్రులకు పట్టాలు ప్రదానం చేసి సందేశం అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, విద్య జ్ఞానాన్ని స్వతంత్ర ఆలోచన, విశ్లేషణాత్మక దృష్టి, విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. జాతీయ విద్యా విధానం లో ఉన్నత విద్యలో మల్టీడిసిప్లినరీ విద్య, డిజిటల్ అభివృద్ధి, రీసెర్చ్ ప్రోత్సాహం వంటి అంశాలు విద్యార్థులకు ఉపయోగకర మన్నారు. వికసిత భారత్ 2047" లక్ష్య సాధనలో విద్యార్థులు దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం భవిష్యత్తులో దేశంలో ప్రముఖ విద్యాసంస్థగా ఎదగాలని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ మహేంద్ర పి. లామా మాట్లాడుతూ, కొత్త విశ్వవిద్యాలయాలకు ఉన్న అవకాశాలను వినియోగించుకుని ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించాలన్నారు. డిగ్రీ ప్లస్" విధానం ద్వారా నైపుణ్యాలు, సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వైస్-చాన్సలర్ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మాట్లాడుతూ, 2006లో స్థాపించబడిన ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆరు జిల్లాల్లో 390కి పైగా అనుబంధ కళాశాలలతో లక్షకు పైగా విద్యార్థులకు విద్య అందిస్తున్నదని తెలిపారు. అకాడమిక్ నాణ్యత, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశోధన, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. పీఎం ఉషా పథకం ద్వారా రూ.20 కోట్లు మంజూరు కావడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడిందన్నారు. ఈ స్నాతకోత్స వంలో మొత్తం 45 గోల్డ్ మెడల్స్ పీహెచ్.డి పట్టాలను ప్రతిభావం తులైన విద్యార్థులకు ప్రదానం చేశారు. 2022-23 , 2023-24 విద్యా సంవత్సరాలకు చెందిన 722 మంది విద్యార్థులు పట్టాలకు అర్హత పొందారు. ఈ కార్యక్రమంలో యాప్షీ చైర్మన్ ఆచార్య కె. మధుమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, జీజీయూ చాన్సలర్ కె.వి.వి. సత్యనారాయణ రాజు, తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మునిరత్నం నాయుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## తెదేపాలో భారీ చేరికలు -- గుర్తేడు మండలం పసుపుమయం



**గంగవరం /గుర్తేడు, పెన్ పవర్, ఏప్రిల్ 10:** గుర్తేడు మండలంలో తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెదేపాలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు పొత్తూరి కాంతారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పల్లాల బాబురావు నాయకత్వంలో పలువురు పెద్దఎత్తున పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే శిరీషాదేవి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారికి తగిన ప్రాధాన్యత, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరినవారు క్రమశిక్షణతో పనిచేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో కిలో త్రినాద్, కొర్రా లక్ష్మణ, కిలో జగత్రాయ్, పాంగి ఉదయ్ రావు, సాదల బాబురావు, శరంకోట గోపాల్ రెడ్డి, శరంకోట అలుమరెడ్డి, కోండ్ల కన్నపురెడ్డి, పాంగి త్రినాథ్, మరిగెల లక్ష్మమ్మ, మరిగెల కాసులమ్మ, కుమారి, బట్ట కన్నపురెడ్డి, గొలుసింగు సింగ్, మహేష్ తదితరులు ఉన్నారు. మొత్తం సుమారు 50 మంది వైకాపా నుండి తెదేపాలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గొర్లె దుస్యంతుడు, టీడీపీ యూనిట్ ఇంచార్జి శివ శంకర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మరిగెల బంతి రాజు, బూత్ ఇంచార్జ్ పసుపులేటి రాంబాబు, జర్తా రాంబాబు, కడబాల గోపి, కొర్రా రామ్మూర్తి, కడబాల దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో రాణించిన విద్యార్థినికి అభినందనలు





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 10:** పోటీ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని రంపచోడవరం నియోజకవర్గ యువజన నాయకులు పండా సిద్ధార్థ దొర సూచించారు. ఇటీవల జరిగిన నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిని ఆయన అభినందించారు. పోలవరం జిల్లా గంగవరం మండలం గంగవరం గ్రామ ప్రభుత్వ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఈ విజయాన్ని సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపి, ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులను కూడా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పండా సిద్ధార్థ దొర మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ పరీక్షల్లో మరింత రాణించాలని, ఉపాధ్యాయులు సరైన మార్గదర్శకత్వం అందిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పొరేట్ పాఠశాలలతో సమానంగా లేదా అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు.

# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "మల్టీమోడల్ ఏఐ ఫ్యూజన్ : జెనరేటివ్ ఏఐ నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ కంప్యూటర్ విజన్ " అనే అంశం పై మూడు రోజుల వర్క్ షాప్




**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 10**

ప్రగతి ఇంజనీరంగ్ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ విభాగం వారి ఆధ్వర్యంలో బి.టెక్ మూడవ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ విద్యార్థినీ, విద్యార్థులకు ఏప్రియల్ 8 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు "మల్టీమోడల్ ఏఐ ఫ్యూజన్ జెనరేటివ్ ఏఐ నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ & కంప్యూటర్ విజన్ " అనే అంశం పై మూడు రోజుల పాటు స్టూడెంట్ వర్క్షాప్ నిర్వహించామని కళాశాల చైర్మన్ డా, పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా డా, మస్జిద్ షేక్, జెటాకోడింగ్ ఇన్నోవేటివ్ సొల్యూషన్స్, బెంగళూరు వారు విచ్చేసారని తెలియజేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంటి నూతన టెక్నాలజీల గురంచి విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారు చేస్తోందని పేర్కొన్నారు. ఈ వర్క్షాప్ ఏఐ టూల్స్ ఉపయోగించి ప్రాజక్ట్, ఛాట్ బోట్ వంటివి ఎలా అభివృద్ధి చేయవచ్చో, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ ఎలా పనిచేస్తాయో సవివరంగా వివరించడం జరిగినది.

ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం. వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డా॥ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా॥ జి.నరేష్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి డా॥ ఎ. రాధాకృష్ణ, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

